ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 208 | పేజీలు: 5 | వెల: రూ.3/- | బుధవారం 4 నవంబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

మహారాష్ట్రలో ముంపు ప్రాంతాలకు పరిహారం

మహారాష్ట్రతో నిరంతరం సంప్రదింపులు జరపండి... వారు అడిగిన సమాచారాన్ని వెంటనే ఇవ్వండి

తుమ్మిడిహట్టి బ్యారేజ్‌పై మహారాష్ట్రతో నిరంతరం సంప్రదింపులు జరపండి - రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 3 (ప్రభాత ఉదయం)



తుమ్మిడిహట్టి బ్యారేజ్‌పైన మహారాష్ట్రతో నిరంతరం సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ముంపునకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే జరిగిన ఒప్పందాలు, ఇతర అంశాలకు సంబంధించిన పత్రాలను మహారాష్ట్రకు అందజేయాలని సీఎం స్పష్టం చేశారు. తుమ్మిడిహట్టిపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష చేశారు.

సర్వే చేయించుకున్నా అభ్యంతరం లేదు

మహారాష్ట్రతో ఇటీవల జరిపిన చర్చలు, ఇతర అంశాలపై అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో ఉంచుతామని చెప్పారు. భూముల ముంపుపై మహారాష్ట్ర ఎలాంటి సర్వే చేయించుకున్నా తమకు అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

మహారాష్ట్ర అధికారులకు కావాల్సిన సమాచారం ఎప్పటికప్పుడు అందించాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమీక్షలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, కార్యదర్శి శ్రీధర్, ఈఎన్‌సీ రమేష్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గతంలో మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు

తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణమే అజెండాగా ముంబయిలో గత నెల 26న మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ భేటీలో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ప్రాధాన్యతను, కలిగే లాభాలను మహారాష్ట్ర సీఎంకు వివరించారు. భేటీ తరువాత పూర్తి స్థాయి నీటిమట్టం 148 మీటర్ల వరకే అని గతంలో తీసుకున్న నిర్ణయాన్ని పునఃసమీక్షించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

అయితే రేవంత్ సర్కార్ నిర్మాణం 152 మీటర్ల ఎత్తు వరకు ఉండాలని కోరుకుంటున్నారు. అయితే దీనికి మహా సర్కార్ గతంలోనే నిరాకరించింది. 148 మీటర్ల వరకు అయితే పునరాలోచిస్తామని భేటీలో ఆ రాష్ట్ర సీఎం హామీ ఇచ్చారు. జలాశయం నిర్మాణం వలన మహారాష్ట్రలో మునిగిపోయే ప్రాంతాల రైతులకు పరిహారం అందించేందుకు కూడా తెలంగాణ ప్రభుత్వం అంగీకరించింది. ఈ మేరకు సర్వే చేసేందుకు ఓ కమిటీని నియమించారు.



చిన్న సిటీలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాలి

ప్రధాని మోదీ పిలుపు

న్యూఢిల్లీ, నవంబర్ 3 (ప్రభాత ఉదయం)

మన దేశంలోని వందలాది చిన్న పట్టణాలను ఆర్థిక వృద్ధి కేంద్రాలుగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం పిలుపునిచ్చారు. పట్టణ ప్రాంతాలు కేవలం నివసించే ప్రదేశాలు మాత్రమే కాదని, దేశ ఆర్థిక కార్యకలాపాలకు అవి ప్రధాన కేంద్రాలని ఆయన నొక్కి చెప్పారు. రూ.21,800 కోట్లతో నిర్మించిన పుణె మెట్రో ప్రాజెక్టును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. పింక్ లైన్ అని పిలిచే పూణె మెట్రో లైన్3ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగానే ఆయన పట్టణాభివృద్ధి గురించి ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా పాల్గొన్నారు.

మెట్రోతో ప్రాంతాల మధ్య అనుసంధానం

కొత్తగా ప్రారంభించిన మెట్రో ప్రాజెక్టుల వల్ల పుణెలోని కొత్త, పాత ప్రాంతాల మధ్య అనుసంధానం మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. “పుణె మెట్రోలో మరొక లైన్ ఈ రోజు ప్రారంభం కావడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. పదేళ్ల క్రితం, పుణెలో ఈ ప్రాజెక్టు మొదటి దశకు శంకుస్థాపన చేసే అవకాశం నాకు లభించింది. హింజావాడి, శివాజీనగర్ మధ్య మెట్రో సేవలు ప్రారంభం కావడంతో, పుణెలోని ఒక ప్రధాన ఐటీ హబ్‌కు ఇప్పుడు మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుంది. ఈ రోజు పనులు ప్రారంభమైన కొత్త లైన్, పుణె పాత, కొత్త ప్రాంతాల మధ్య అనుసంధానాన్ని మరింత పటిష్టం చేస్తుంది” అని మోదీ పేర్కొన్నారు.

అమిత్ షాకు మంత్రి అడ్లూరి కౌంటర్!

తప్పులుంటే బయటపెట్టాలని కేంద్రానికి సవాల్

దమ్కీలకు భయపడబోమని వ్యాఖ్య

ఎస్ఐఆర్‌తో ఓట్ల తొలగింపునకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపణ

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 3 (ప్రభాత ఉదయం)



కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తప్పులు చేస్తే కేంద్ర హోంశాఖ చేతిలో ఉన్న అధికారాలతో వాటిని బయటపెట్టాలని సవాల్ విసిరారు. జనాలను పోగేసి దమ్కీలు ఇస్తే భయపడేవాళ్లు ఇక్కడ ఎవరూ లేరని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ పేరు చెబితే బీజేపీ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. బడుగు, బలహీన వర్గాలు కాంగ్రెస్‌కు అండగా ఉన్నందునే వారి ఓట్లను తొలగించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను బీజేపీ ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి నిజాయతీ ఉంటే ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని అడ్లూరి డిమాండ్ చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని వివిధ పార్టీలు కోరుతున్నా కేంద్రం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న ఉద్దేశమేంటని నిలదీశారు. రాజ్యాంగం ద్వారా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రజలకు కల్పించిన ఓటు హక్కును హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా వెనుక అదానీ, అంబానీ ఉన్నారని మంత్రి ఆరోపించారు. దేశ సంపదను ఆ ఇద్దరు పారిశ్రామికవేత్తల చేతుల్లో పెడుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు, ఎన్నికల ప్రక్రియపై బీజేపీని లక్ష్యంగా చేసుకుని అడ్లూరి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

త్వరగా చర్చకు రండి



ఇప్పటికే 24 గంటలు గడిచిపోయాయి:

మోదీకి సవాల్ విసిరిన రాహుల్

న్యూఢిల్లీ, నవంబర్ 3 (ప్రభాత ఉదయం)

తనతో చర్చకు రావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సవాలు విసిరి 24 గంటలు గడిచిపోయాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రతిపక్షం దేశద్రోహి అని మోదీ అరోపించడంపై రాహుల్ మండిపడ్డారు. ‘అసలు దేశద్రోహి ఎవరు? విదేశీ శక్తులతో ఎవరికి సంబంధాలు ఉన్నాయి? ఆ సంబంధాలు ఎలాంటివి? ఆలస్యం చేయకండి, త్వరగా చర్చకు రండి, భయపడకండి’ అని మోదీకి సవాల్ విసిరారు. ఏ వేదికైనా, ఏ సమయమైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని రాహుల్ పేర్కొన్నారు.మీడియా, యువత సమక్షంలో ఒకే వేదికపై మాట్లాడుకుందామన్న రాహుల్, ఈ చర్చలో వ్యాఖ్యతగా ఎలా చీఫ్ మోహన్ భగవత్‌ను కూర్చోబెట్టినా తనకు ఎలాంటి అభ్యంతరం లేదని వ్యాఖ్యానించారు. ఆర్థిక వ్యవస్థ, అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలు, క్యాబినెట్‌కు సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా

..మిగతా 3లో

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదుకు గడువు పెంపు

హైదరాబాద్, నవంబర్ 3 (ప్రభాత ఉదయం)



తెలంగాణ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు కోసం ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ చివరి రోజు వరకూ దరఖాస్తు చేసుకోవచ్చునని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గంలోని అర్హులు ఓటు కోసం ఈ నెల 6 వరకు ఫారం 18 సమర్పించాలని సీఈవో పేర్కొన్నారు.

వచ్చే నెల 30న పట్టభద్రుల ఓటర్ల తుది జాబితా

ఈ నెల 6 వరకు అందిన దరఖాస్తులను పరిశీలించి 25వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించనున్నట్లు సుదర్శన్ రెడ్డి తెలిపారు. ముసాయిదా జాబితా ప్రచురించిన తర్వాత ఈ నెల 25 నుంచి డిసెంబరు 10 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల సమయంలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని వెల్లడించారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిశీలించి వచ్చే నెల 30న పట్టభద్రుల ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తారు. తుది జాబితా ప్రకటించిన తర్వాత కూడా నామినేషన్ల గడువు చివరి రోజు వరకు కూడా గ్రాడ్యుయేట్లు ఓటు కోసం దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉందని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. సీఈవో వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యలు రావడంతో గత రెండు రోజులు ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ స్తంభించింది. ఇవాళ మధ్యాహ్నం సాంకేతిక సమస్యలు సరిచేశారు.



ట్రంప్‌కు అగ్నిపరీక్ష..

అమెరికాలో మొదలైన మధ్యంతర ఎన్నికల పోలింగ్

న్యూఢిల్లీ, నవంబర్ 3 (ప్రభాత ఉదయం)

అమెరికా రాజకీయ భవిష్యత్తును నిర్దేశించనున్న కీలకమైన మధ్యంతర ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (రిపబ్లికన్ పార్టీ) రెండేళ్ల పాలనకు ప్రజా తీర్పుగా భావిస్తున్న ఈ ఎన్నికల ప్రక్రియ మంగళవారం ఉదయం (అమెరికా కాలమానం ప్రకారం) మొదలైంది. న్యూయార్క్, న్యూజెర్సీ, వర్జీనియా, కనెక్టికట్ సహా పలు తూర్పు తీర రాష్ట్రాల్లో స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6 గంటలకు పోలింగ్ మొదలవగా, ఓటు వేసేందుకు ప్రజలు ఉదయాన్నే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు.

ఈ ఎన్నికల్లో ప్రతినిధుల సభలోని మొత్తం 435 స్థానాలతో పాటు, సెనెట్‌లోని 100 స్థానాలకు గాను 35 సీట్లకు పోలింగ్ జరుగుతోంది. వీటితో పాటు 36 రాష్ట్రాల గవర్నర్ పదవులకు కూడా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 21 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రికార్డు స్థాయిలో ఇప్పటికే 5.9 కోట్ల మంది

..మిగతా 2లో

రెవెన్యూ, ఫారెస్ట్ భూములపై కీలక నిర్ణయం..

ఏళ్ల నాటి సమస్యకు మంత్రి పొంగులేటి మాస్టర్ ప్లాన్!

హైదరాబాద్, నవంబర్ 3 (ప్రభాత ఉదయం)



రెవెన్యూ, అటవీ (ఫారెస్ట్) భూముల సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆయన సచివాలయంలో రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు ,సర్వే, సెటిల్‌మెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సరిహద్దు వివాదాల వల్ల సామాన్య ప్రజలు, రైతులు ఏమాత్రం నష్టపోకూడదని రెండు విభాగాలు పూర్తి సమన్వయంతో జాయింట్ సర్వేలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. భూ వివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

భూ తగాదాల పరిష్కారానికి రీ సర్వే

రీ సర్వే పనులు పారదర్శకంగా నిర్వహించాలి.

రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి.

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి.

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





ప్రభుత్వ భూములను కాపాడడంతోపాటు భూ తగాదాలను పరిష్కరించేందుకే ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రీ సర్వే పనులు చేయిస్తోందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మానవపాడు మండలం జల్లాపురం గ్రామ శివారులో నిర్వహిస్తున్న రీసర్వే పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. నిబంధనలను అనుసరించి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని, హద్దుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రైతుల పొలాల సర్వే విషయంలో పక్క చేను రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇరుపక్షాల సమక్షంలో నిష్పక్షపాతంగా సర్వే చేయాలన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు సర్వేకు సహకరించాలని, ప్రజలకు ఏమైనా సందేహాలు ఉంటే అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని కోరారు. లైసెన్స్ సర్వేయర్ల సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. సమీప పొలాల రైతులు కలెక్టర్ ను కలవగా వివిధ అంశాలపై మాట్లాడారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు రబీ సీజన్ లో ఆరుతడి పంటలపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని రిజర్వాయర్లలో ఉన్న కొద్దిపాటి నీళ్లను వచ్చే వర్షాకాలం వరకు తాగునీటి అవసరాలకు వినియోగించడం జరుగుతుందన్నారు. పంటలకు సాగునీటిని విడుదల చేసే అవకాశం లేదని తమ బోరు, బావుల్లో నీటి లభ్యత ఆధారంగా మాత్రమే పంటలు సాగు చేయాలని, ఎలాంటి నీటి వసతులు లేని రైతులు ఏ పంటలు సాగు చేయవద్దన్నారు. ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని, పాడిపై కూడా రైతులు దృష్టి పెడితే మంచి ఆదాయాన్ని పొందవచ్చన్నారు. సమీపంలోని ఆర్డిఎస్ కాలువను పరిశీలించిన కలెక్టర్ నీళ్లు చాలా తక్కువగా ఉన్నందున రైతులు తుంగభద్ర నీటిపై ఆధారపడి పంటలు సాగు చేస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఉపాధి హామీలో ఒక్కో గ్రామ పంచాయతీలో రూ.1.0 కోటి విలువైన పనులను చేసేందుకు అవకాశం ఉందన్నారు. విబిజి రాంజీ పథకంలో జలసిరి కార్యక్రమంలో పంట కుంటలు, ఇంకుడు గుంతలు, తదితర జల సంరక్షణ పనులను పెద్ద ఎత్తున చేపట్టాలని అధికారులకు సూచించారు. రైతు కూలీలు వ్యవసాయ పనులు చేయలేకపోతున్నామని నిరుత్సాహ పడకుండా ఉపాధి హామీ పనులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటే లబ్ధి పొందవచ్చన్నారు. ఉపాధి హామీలో కాలువల వెంట పెరిగిన ముళ్ల పొదలను తొలగించడంతోపాటు డిస్ట్రిబ్యూటరీ, ఫీడర్ ఛానల్ కాలవల్లో పూడికతీత పనులు కూడా చేపట్టేందుకు అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలియజేశారు.ఈ పర్యటనలో సర్పంచ్ నందిని, సర్వే ఏడి నూకరాజు, తహసిల్దార్ మన్సూర్ అలీ సిద్ధికి, డిప్యూటీ తహసిల్దార్ రాములు, ఆర్ఐ గురురాజు, సర్వేయర్ ఇలాయత్, తదితరులున్నారు.



ఏఐకేఎస్ మహాసభలను జయప్రదం చేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 3(ప్రభాత ఉదయం)

ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు నల్లగొండలో జరిగే ఆల్ ఇండియా కిసాన్ సభ 36వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జీకే ఈదన్న, కార్యదర్శి ఏ. వెంకటస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం గద్వాల సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. జిల్లాలో 13 మండలాలను తీవ్ర కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించినందున తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేలు, ఆహార పంటలకు రూ.30 వేల పరిహారం అందించాలని కోరారు. వ్యవసాయ రుణాలను రీషెడ్యూల్ చేసి, కొత్త పంటలకు రుణాలు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.



అర్ఇడిఇఎస్-2026 సుస్థిరమైన, వినూత్నమైన సివిల్ ఇంజినీరింగ్ పరిష్కారాలపై ప్రత్యేక సదస్సు

ఈనెల 26,27 తేదీల్లో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఇఎస్సి ఐ)లో రెండు రోజుల పాటు సదస్సు

హైదరాబాద్,నవంబర్ 3(ప్రభాత ఉదయం)



సివిల్ ఇంజినీరింగ్ రంగంలో స్థిరమైన అభివృద్ధి, వినూత్న ఆవిష్కరణలు,విపత్తులను తట్టుకునే నిర్మాణాల రూపకల్పన,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై చర్చించేందుకు అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజినీర్స్ (ఇండియా) హైదరాబాద్ సెంటర్ ఆధ్వర్యంలో అర్ ఐ డి ఈ ఎస్-2026 సదస్సును నిర్వహించనున్నారు.నవంబర్ 26,27 తేదీల్లో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఇఎస్సి ఐ)లో రెండు రోజుల పాటు ఈ సదస్సుతో పాటు బిల్డ్-టెక్ ఎక్స్‌పో 2026 జరగనుంది.ఈ కార్యక్రమానికి దేశ,విదేశాలకు చెందిన 1,000 మందికి పైగా సివిల్ ఇంజినీరింగ్ నిపుణులు, స్ట్రక్చరల్ ఇంజినీర్లు,ఆర్కిటెక్ట్‌లు,కాంట్రాక్టర్లు,పారిశ్రామికవేత్తలు,విద్యావేత్తలు,పరిశోధకులు,విద్యార్థులు హాజరు కానున్నారు.నిర్మాణ రంగం,మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఎదురవుతున్న సవాళ్లు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై వారు చర్చించనున్నారు.ఈ సదస్సులో పలువురు ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ నిపుణులు ప్రసంగించనున్నారు.నలంద విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సునైనా సింగ్ ముఖ్యోపన్యాసం చేయనున్నారు. క్రీ.పూ.415 నాటి చారిత్రక నలంద నిర్మాణాల పునరుద్ధరణ, పునరావాసం,పునర్నిర్మాణ అంశాలపై ఆమె ప్రసంగించనున్నారు.ప్రొఫెసర్ డాక్టర్-ఇంగ్ మార్వాన్ అల్‌జయ్యాలే ఆధునిక డీప్ ఫౌండేషన్ ఇంజినీరింగ్‌పై వివరించనున్నారు.డాక్టర్ వి. రాజేంద్రన్,సిఎస్ఐ ఆర్-ఎస్ ఇఆర్ సి చెన్నై డైరెక్టర్ డాక్టర్ ఎన్. ఆనందవల్లి,డాక్టర్ మొహమ్మద్ అబ్బాల్ స్ట్రక్చరల్ రిహాబిలిటేషన్, స్ట్రక్చరల్ హెల్త్ మానిటరింగ్,లాంగ్ స్పాన్ నిర్మాణాలపై తమ అనుభవాలను పంచుకోనున్నారు.డిజిటల్ ఇంజినీరింగ్,బిమ్ ఆధారిత డిజైన్,3డి కాంక్రీట్ ప్రింటింగ్ వంటి ఆధునిక అంశాలపై రాయ్ అనిరుద్ధ, ఎల్,టి కన్‌స్ట్రక్షన్‌కు చెందిన ఎర్.వి.ఉమామహేశ్వరన్ ప్రసంగించనున్నారు.అలాగే హై-రైజ్ భవనాల్లో ప్లంబింగ్ వ్యవస్థలు,గ్రీన్ రూఫ్స్, వర్టికల్ ట్రాన్స్‌పోర్టేషన్,కాంపోజిట్ స్ట్రక్చర్స్ వంటి అంశాలపై ఎర్. వీరేష్ ఎస్.సి.డాక్టర్ అంకిత్ గార్గ్,ఎర్.వి.జగదీష్ కుమార్,ఎర్.గురురాజ్ ఎస్.థాలి తమ అభిప్రాయాలను వెల్లడించనున్నారు.వాతావరణ మార్పులు,తీవ్ర ప్రకృతి వైపరీత్యాలు,వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ,పాతబడుతున్న మౌలిక సదుపాయాల నేపథ్యంలో భవిష్యత్తు నిర్మాణ రంగానికి అవసరమైన సురక్షితమైన,సుస్థిరమైన,వినూత్న ఇంజినీరింగ్ పరిష్కారాలను ప్రోత్సహించడమే ఆర్ ఐ డి ఇ ఎస్ -2026 ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ సదస్సు ద్వారా పరిశ్రమలు,విద్యాసంస్థలు,ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం,సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి మరింత బలోపేతం కానుంది.సదస్సుతో పాటు నిర్వహించే బిల్డ్-టెక్ ఎక్స్‌పో 2026లో ఆధునిక నిర్మాణ సామగ్రి, అత్యాధునిక యంత్రాలు,ఇంజినీరింగ్ సాఫ్ట్‌వేర్,పర్యావరణహిత నిర్మాణ పరిష్కారాలు,నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శించనున్నారు.ఉత్పత్తుల ప్రత్యక్ష ప్రదర్శనలు,వ్యాపార అవకాశాలు,నెట్‌వర్కింగ్‌కు ఈ ఎక్స్‌పో వేదికగా నిలవనుంది.ఈ ప్రదర్శనను సాధారణ ప్రజలు కూడా సందర్శించవచ్చు.ఈ కార్యక్రమంలో ఎసిసిఇ (ఐ) హైదరాబాద్ సెంటర్ చైర్మన్ ఎర్. భీమ్ రావు జలిగామా నాయకత్వంలో నిర్వహించబడుతోంది.ఆర్గనైజింగ్ చైర్మన్‌గా ఎర్.రాజ్‌కుమార్ కాచర్ల,ఎసిసిఇ (ఐ) సెక్రటరీ జనరల్‌గా ఎర్.అడేపు కాశీరామ్,ఆర్గనైజింగ్ కో-చైర్మన్‌గా ఎర్.సద్ది మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎర్.సి.రమేష్, గౌరవ కార్యదర్శిగా ఎర్.డి.ఎస్.జయప్రకాశ్,ఆర్గనైజింగ్ ట్రెజరర్‌గా ఎర్.రుద్ర అమర్నాథ్ బాబు,మీడియా కన్వీనర్‌గా ఎర్.అక్కల సుధాకర్ వ్యవహరించనున్నారు.

జిల్లా కబడ్డీ జట్టుకు 22 మంది క్రీడాకారుల ఎంపిక

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 3(ప్రభాత ఉదయం):

గద్వాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో 36వ సబ్‌జూనియర్ కబడ్డీ జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 170 మంది క్రీడాకారులు పాల్గొనగా, ప్రతిభ ఆధారంగా 22 మందిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షురాలు డీకే స్నిగ్ధారెడ్డి ఆధ్వర్యంలో ఎంపికలు జరిగాయి. ఎంపికైన క్రీడాకారులకు నవంబర్ 4 నుంచి 10 వరకు ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నర్సింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండల వెంకటరాములు, కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ అబ్రహం, స్రవంతి, పీడీ జగదీష్, కబడ్డీ అసోసియేషన్ ట్రెజరర్ చందు, జాయింట్ సెక్రటరీ టీ. రవి, వైస్ ప్రెసిడెంట్లు టీ. వెంకటేష్, కరెంటు నరసింహులు, రజక నర్సింలు, దేవదాస్ , టీ. నగేష్, ఈసీ మెంబర్ జిమ్ పాషా, వెంకటన్న, సీఎం గంట పరశురాములు, రమేష్ పోలీస్, సీనియర్ క్రీడాకారులు బుజ్జిబాబు, మహేష్, పేపర్ నరసింహ, మనీ, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్‌కు అగ్నిపరీక్ష..

మొదటి పేజీ తరువాయి...

ముందస్తు ఓటింగ్ లేదా మెయిల్-ఇన్ బ్యాలెట్ల ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఈ ఎన్నికలపై ప్రజల్లో ఉన్న ఆసక్తిని తెలియజేస్తోంది. అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో, ఆయన పాలనకు ఈ ఎన్నికలను ఒక రెఫరెండంగా పరిగణిస్తున్నారు. ద్రవ్యోల్బణం, పెరుగుతున్న జీవన వ్యయం, సరిహద్దు భద్రత, అక్రమ వలసలు, వాణిజ్య సుంకాల వంటి అంశాలు ఓటర్లను ప్రధానంగా ప్రభావితం చేస్తున్నాయి. అత్యధిక సర్వేల ప్రకారం ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లకే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంచనాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్‌లోని రెండు సభల్లో (ప్రతినిధుల సభ, సెనెట్) రిపబ్లికన్లకు స్వల్ప మెజార్టీ ఉంది. ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లు కనీసం ఒక్క సభలోనైనా ఆధిపత్యం సాధిస్తే, అధ్యక్షుడు ట్రంప్ విధానపరమైన నిర్ణయాలకు, చట్టాల ఆమోదానికి అడ్డంకులు సృష్టించే అవకాశం లభిస్తుంది. అయితే, డెమోక్రాట్లు గెలిస్తే, వారు ప్రతిపాదించే ప్రతి బిల్లును తన వీటో అధికారంతో అడ్డుకుంటానని ట్రంప్ ఇప్పటికే స్పష్టం చేశారు. టెక్సాస్, మిచిగాన్, ఐయోవా వంటి కీలక రాష్ట్రాల్లో సెనెట్ స్థానాలకు తీవ్రమైన పోటీ నెలకొంది.

తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) మల్దకల్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 3(ప్రభాత ఉదయం):



తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు మరియు గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి, గొంగళ్ల రంజిత్ కుమార్, జిల్లా అధ్యక్షుడు బుచ్చిబాబు యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) మల్దకల్ మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం టీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మల్దకల్ మండల అధ్యక్షుడిగా బి. విష్ణు, ప్రధాన కార్యదర్శిగా గోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆంజనేయులు, మండల మీడియా ఇన్‌చార్జిగా మున్నాఫ్ ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా కుమ్మరి రమేష్, లక్ష్మన్న, బీసన్న, గోపాల్, అధికార ప్రతినిధులుగా చాకలి వెంకటేష్, తిరుపతమ్మ, శ్యామల, సలహాదారులుగా మీసాల కిష్టన్న, తిరుపతన్న, మండల కార్యవర్గ సభ్యులుగా భూపతి నాయుడు, హనుమేష్, కుమ్మరి వీరేష్, సుదర్శన్, రాముడు, రోషన్న, తిరుమలేష్, శాంతిరాజ్, బాస్ అంజి, బంగి పరుశ, ఆశన్న, తిమ్మప్ప, గోకారి, గుండన్న, కృష్ణ, శ్రీను, చిన్న రాముడు ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ. నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గం పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. తెలంగాణ రక్షణ సేన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు బుచ్చిబాబు యాదవ్ మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీలో ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని కోరారు. తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత ప్రకటించిన పాంచజన్యంలో ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి,వ్యవసాయం, సామాజిక న్యాయం సాధనకు పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి పేదవారికి నాణ్యమైన విద్య, వైద్యం అందించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, రైతుల సంక్షేమం, అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించడమే పార్టీ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న బ్రహ్మోత్సవాలకు రండి




ఈ నెల 7 నుంచి 11 వరకు శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

అధికారులకు ఆహ్వాన పత్రికలు అందజేత

గద్వాల, నవంబర్ 3(ప్రభాత ఉదయం)

జోగులాంబ గద్వాల జిల్లాలోని కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో వెలసిన అత్యంత ప్రాచీనమైన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని దేవాదాయశాఖ అధికారులు, ఆలయ నిర్వాహకులు కోరారు.







ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు మంగళవారం గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, తహసీల్దార్ కరుణాకర్, ఎస్ఐ శ్రీనివాసులు, ఎంపీడీవో రమణరావుతో పాటు వివిధ శాఖల అధికారులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. బ్రహ్మోత్సవాల్లో స్వామివారి దర్శనం చేసుకుని ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

బాబుల్ రెడ్డి నగర్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా, టి ప్రేమ్‌గౌడ్‌లు





బాబుల్ రెడ్డి నగర్ లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సోమ శ్రీనివాస్ గుప్తా, టి ప్రేమ్ గౌడ్ లు

బుద్వేల్, నవంబరు 3 (ప్రభాత ఉదయం)

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ సహకారంతో బాబుల్ రెడ్డినగర్ బస్తీలో సీసీ రోడ్లు వేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ ఉ పాధ్యక్షులు సోమ శ్రీనివాస్ గుప్తా, టి ప్రేమ్ గౌడ్ లు తెలిపారు. బాబుల్ రెడ్డి నగర్ లో జరుగుతున్న రోడ్డు పనులను మం గళవారం పార్టీ నాయకులు ఎస్ జైపాల్, ధనుంజయ తదితరులతో కలసి వారు పరిశీలించారు. అనం తరం వారు మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో కోట్లాది రూ పాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వాటికంతటికి ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కృషి యే కారణమన్నారు. అభివృద్ధి పనులు నాణ్యతగా జరిగేటట్లు అధికారుల పర్యవేక్షణ చేపట్టాలన్నారు. అదే సమయంలో స్థానిక ప్రజలు పనులు నాణ్యతగా జరుగుతున్నాయా.. సరైన విదంగా క్యూరింగ్ జరుగుతు ందా అని చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ వెంకటేశ్, ఓంప్రకాష్, కల్లెం లక్ష్మారెడ్డి, కాళీదాసు, కిషోర్, రవి, ప్రవీణ్, సన్నీ, మల్లేశ్, ఉప్పరి హనుమంతు, పోతురాజు మల్లేశ్, ఎం శ్రీనివాసు, రాము, క్రిష్ణ, నాగరాజు, అనంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వాసవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో జరిగిన మేజ్ - ఎక్స్ టెక్ - ఎ - థాన్ 3.0 లో పాల్గొన్న విద్యార్థులు

వాసవి కాలేజ్‌లో "మేజ్-ఎక్స్ టెక్-ఏ-థాన్ 3.0" విజయవంతం

రాజేంద్రనగర్, నవంబరు 3 (ప్రభాత ఉదయం) : :

హైదరాబాద్‌లోని వాసవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఏ), మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రోబోటిక్స్ క్లబ్ వాసవి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్, అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ (ఏ ఎస్ ఎం ఈ) స్టూడెంట్ సెక్షన్ సంయుక్తంగా నిర్వహించిన " మేజ్ - ఎక్స్ టెక్ - ఎ థాన్ 3.0" పోటీ విజయవంతంగా జరిగింది. ఈ పోటీల లో తెలంగాణలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, స్వయంగా రూపొందించిన మేజ్-సాల్వింగ్ రోబోట్లను ప్రదర్శిస్తూ తమ సాంకేతిక ప్రతిభను చాటుకున్నారు. రోబోటిక్స్, ఆటోమేషన్, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఈ పోటీ నిర్వహించబడింది.ఈ సందర్భంగా వాసవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లోని రోబోటిక్స్ క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్, ఏ ఎస్ ఎం ఈ స్టూడెంట్ సెక్షన్ ఫ్యాకల్టీ అడ్వైజర్ డాక్టర్ పీ వీ ఎస్ సుభాషిణి మాట్లాడుతూ, ప్రతి విద్యా సంవత్సరంలో " టెక్ - ఎ - థాన్ " సిరీస్‌ను వివిధ రోబోటిక్స్ కాన్సెప్ట్ లతో నిర్వహిస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచన, సాంకేతిక నైపుణ్యాలను ప్రోత్సహించడం లక్ష్యమని తెలిపారు. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. టి. రామమోహన్ రావు మాట్లాడుతూ, " మేజ్ - ఎక్స్ టెక్ - ఎ - థాన్ " తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులు ఆసక్తిగా పాల్గొనే తమ విభాగం యొక్క ఫ్లాగ్‌షిప్ ఈవెంట్‌గా గుర్తింపు పొందిందని, ప్రతి సంవత్సరం మరింత విస్తృత స్థాయిలో నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.విద్యార్థుల్లో పరిశోధన, నవీన ఆలోచనలు, సాంకేతిక పోటీ స్ఫూర్తిని పెంపొందించే వేదికగా ఈ కార్యక్రమం నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

త్వరగా చర్చకు రండి

మొదటి పేజీ తరువాయి...

నిర్ణయాలు తీసుకోవడం, అదానీ కేసులను మూసివేయడం, ఎప్‌స్టీన్ అంశాలపై బహిరంగంగా చర్చించడానికి తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. అసలు నిజాలు ఏంటో ప్రజల ముందు బయటపెడతానని రాహుల్ గాంధీ వెల్లడించారు.



పరువు నష్టం దావా ఎందుకు వేయడం లేదు?

తనపై చేస్తున్న ఆరోపణలపై కూడా రాహుల్ ఎక్స్ పోస్టులో ప్రస్తావించారు. "నాపై ఆరోపణలు చేస్తున్నారు కదా? రండి వాటి గురించి కూడా మాట్లాడుదాం. బహుశా నాపై సుమారు 45 పరువు నష్టం దావాలు ఉన్నాయి. కానీ, ఈ చర్చా అంశంపై, విదేశీ సంబంధాల విషయంలో మాత్రం మీరు ఎందుకు పరువు నష్టం దావా వేయడం లేదు? వేయండి చూద్దాం, దానిపై కూడా బహిరంగంగా చర్చిద్దాం" అని రాహుల్ గాంధీ మోదీకి సవాల్ విసిరారు. చివరిలో మోదీకి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు రాహుల్.

విదేశీ సహాయంతో మోదీ ప్రధానమంత్రి అయ్యారని, భారతదేశ ఆర్థిక వ్యవస్థ విదేశీ శక్తుల నియంత్రణలో, మద్దతుతో ఉందని రాహుల్ గాంధీ ఇటీవల చేసిన ఆరోపణల నేపథ్యంలో ఈ కొత్త సవాలు తలెత్తింది. అంతకుముందు, రాహుల్ గాంధీ తన ఎక్స్ ఖాతాలో చేసిన పోస్టులో, "మోదీ, ఈ దేశానికి అబద్ధాలు చెప్పడం ఆపండి. మీరు విదేశీ సహాయం వల్లే ప్రధాని అయ్యారు. విదేశీ సహాయం వల్లే ప్రధానిగా కొనసాగుతున్నారు. మీ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా విదేశీయుల నియంత్రణలో, మద్దతుతో ఉంది. విదేశీ సోషల్ మీడియా మీకు పూర్తి మద్దతు ఇస్తోంది" అని పేర్కొన్నారు.

మోదీ ఏమన్నారంటే?

ఇదిలా ఉండగా, ఇటీవల గుజరాత్‌లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జరిగిన రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకల్లో పాల్గొన్న మోదీ ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రతిపక్షం తమ ప్రజాస్వామ్య పాత్రను నిర్వర్తించకుండా అడ్డంకులు సృష్టించే శక్తిగా మారిందని వ్యాఖ్యానించారు. దేశాన్ని విభజించడానికి కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని ఆయన ఆరోపించారు.

ఘనంగా కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు

రాజేంద్రనగర్, నవంబర్ 3 (ప్రభాత ఉదయం)

కాటేదాన్ డివిజన్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి శెట్టి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీనివాస్ జన్మదిన పురస్కరించుకొని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన నివాసంలో శ్రీనివాస్ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైలార్దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రేమ్ గౌడ్, కాటేదాన్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనుంజయ్, నాయకులు సరికొండ వెంకటేష్, ఓం ప్రకాష్, బాబురావు, హనుమంతు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా డిగ్రీ పాసైన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలి

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఎ సదాలక్ష్మి

బుద్వేల్, నవంబరు 3 (ప్రభాత ఉదయం)

డిగ్రీ పాసయిన యువతీ యువకులందరు తప్పనిసరిగా గ్యాద్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఈ నెల 6వ తేదీ లోగా తమ పేర్లను ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఎ సదాలక్ష్మి అన్నారు. మహబూబ్నగర్, రం గారెడ్డి, హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తన పేరు ను మంగళవారం ఆమె రాజేం ద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతం లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఓటరు గా నమోదు చేసుకున్న వారు కూడా తిరిగి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, డిగ్రీ ఉత్తీర్ణత పొందిన మార్కుల మెమో, ఒక ఫోటో అవసరం ఉంటుందన్నారు. రంగారెడ్డి జిల్లా లో ముఖ్యంగా రాజేంద్రనగర్ మండలంలో డిగ్రీ ఉ త్తీర్ణులైన వారు వేల సంఖ్య లో ఉంటారని వారందరు తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా డిగ్రీ పాసైన మహిళలు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలన్నారు. రాబోయే రోజులలో చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యం పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గుర్తు చేశారు.



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఓటరు గా నమోదు చేసుకున్న తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఎ సదాలక్ష్మి



బుద్వేల్ రైల్వే స్టేషన్ బస్తీలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఓటరు గా నమోదు చేసుకోవాలని దరఖాస్తులను పంపిణీ చేస్తున్న కాటేదాన్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోండి : ఎస్ వెంకటేష్

బుద్వేల్, నవంబరు 3 (ప్రభాత ఉదయం) :

కాటేదాన్ డివిజన్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ లో డిగ్రీ/గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న యువతీ యువకులకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉ చితంగా దరఖాస్తు ఫామ్‌లను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని కాలనీలలో పర్యటించారు. అర్హులైన గ్రాడ్యుయేట్ యువకులను కలిసి వారికి దరఖాస్తు ఫామ్‌లను స్వయంగా అందజేశారు.అనంతరం ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ... శ్రీరామ్ నగర్, వెంకటేశ్వర కాలనీ, నేతాజీ నగర్ కాలనీలలో డిగ్రీ చదువు పూర్తి చేసుకున్న ప్రతి గ్రాడ్యుయేట్ యువకుడు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. డివిజన్ పరిధిలోని నిరుద్యోగ యువతకు నిరంతరం అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని తెలిపారు. కాలనీల అభివృద్ధికి, యువత భవిష్యత్తుకు తమ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సమయానికి దరఖాస్తులను పూర్తి చేసి సమర్పించాలని సూచించారు.ఈ పంపిణీ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నోముల రాము యాదవ్ , మైసీ రెడ్డి , రాజేష్ యాదవ్ , కొంపల్లి జగదీష్ , శశి కుమార్ , జె సునీల్ , వెంకటరమణ , మహేష్ , నాని ముదిరాజ్ , జగదీష్ , మహేందర్ , అఖిల్ గౌడ్ , రాకేష్ యాదవ్ , శ్రీకాంత్ చారి , సాయి చారి , మధు చారి , రవి , రిషి , అశోక్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు..



తాను చిన్న నాడు చదువుకున్న పాఠశాలకు సౌండ్ సిస్టమ్ ను బహుకరిస్తున్న మంగలారం బాబు రావు

చదువుకున్న పాఠశాలకు మంగలారం బాబు రావు చేయూత

బుద్వేల్, నవంబరు 3 (ప్రభాత ఉదయం)

ప్రేమావతిపేట్ మండల ప్రాథమిక పాఠశాల కు ఆ పాఠశాల లో చదువుకున్న పూర్వ విద్యార్థి మంగలారం బాబురావు రూ. 50వేలు ఖరీదు చేసే సౌండ్ సిస్టమ్ ను బహుకరించారు. మంగళారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మునీరా బేగం కు సౌండ్ సిస్టమ్ ను అందజేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ, చిన్ననాడు చదువుకున్న పాఠశాల కు ఏదో ఒకటి చేయాలనే ఆలోచన తో ప్రతి రోజు ప్రేయర్ కు ఉపయోగకరంగా ఉంటుందని, మైక్, సౌండ్ సిస్టమ్ ను అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు, స్థానిక నాయకులు పి మల్లేశ్ యాదవ్, గోల్కొండ రాజ్ కుమార్, ఎడ్లకాడి సూర్యం, చంద్రశేఖర్, బీఆర్ సుమన్, సురేశ్, మోజెస్, నరేశ్, ఎడ్లకాడి రవి, కవ్వగూడెం జనార్ధన్, చిలుకూరి శ్రీనివాసులు, టీచర్లు దాసరి సరిత, గాయత్రి, అంగన్వాడీ టీచరు వినోద, పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మైలార్ దేవుపల్లి డివిజన్ జలమండలి అధికారికి వినతి పత్రం అందచేస్తున్న టీడీపీ నాయకులు ఉస్కేమూరి విజయ్ కుమార్

మైలార్దేవుపల్లి డివిజన్‌లో పాడైన మ్యాన్ హోళ్లను బాగు చేయాలి

టీడీపీ నాయకులు ఉస్కేమూరి విజయ్ కుమార్

బుద్వేల్, నవంబరు 3 (ప్రభాత ఉదయం)

మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీలలో డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని టీడీపీ మైలార్దేవుపల్లి డివిజన్ నాయకులు ఉస్కెమూరి విజయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మైలార్దేవుపల్లి డివిజన్ జలమండలి అధికారులకు ఆయన వినతి పత్రం అందజేశారు. లక్ష్మీగూడ టెలిఫోన్ కాలనీ, వాంబే కాలనీ, రాజీవ్ గృహ కల్ప, వాసవి కాలనీ, మధుబన్ కాలనీ, గగన్ పహడ్, వీకర్ సెక్షన్ కాలనీ, మధురానగర్, ఆనంద్ నగర్, బాలాజీ నగర్, బృందావన్ కాలనీ, టీఎన్ పోస్ కాలనీ ప్రాం తాలలో డ్రైనేజీ నీరు రోడ్లపైకి రావడం ద్వారా ప్రజలు అనేక ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు భాధ్యతయుతంగా పనిచేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండ చూడాలన్నారు.

ప్రజల భద్రతే లక్ష్యంగా.. సొంత ఖర్చులతో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

28వ వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్ చొరవకు స్థానికుల అభినందనలు





దగ్గరుండి స్పీడ్ బ్రేకర్లు పరిశీలిస్తున్నా కౌన్సిలర్ చంద్రశేఖర్...

జోగుళాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 3(ప్రభాత ఉదయం):

ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ గద్వాల పట్టణంలోని 28వ వార్డులో రోడ్డు ప్రమాదాల నివారణకు వార్డు కౌన్సిలర్ జి. చంద్రశేఖర్ తన సొంత ఖర్చులతో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించారు. వార్డులోని స్కూల్ జోన్, మసీదు సమీపంతో పాటు వాహనాల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయించి ప్రజల భద్రతకు చొరవ చూపారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వాహనదారులు రోడ్లపై అతివేగంగా ప్రయాణించకుండా నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారే వాహనాలు నడపాలని కోరారు. ముఖ్యంగా పాఠశాలలు, ప్రార్థనా మందిరాల సమీపంలో వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వేగాన్ని నియంత్రించుకోవాలని సూచించారు.ప్రజల ప్రాణాల రక్షణ కోసం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతను గుర్తించి సొంత ఖర్చులతో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించడం అభినందనీయమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు కౌన్సిలర్ చంద్రశేఖర్ తీసుకున్న చొరవను పలువురు అభినందించారు.





గువ్వలదిన్నె నుంచి నందిన్నెకు

ఆర్టీసీ బస్సు నడపాలి

బస్సు సౌకర్యం లేక విద్యార్థులకు ఇబ్బందులు..గద్వాల ఎమ్మెల్యే, డిపో మేనేజర్‌కు వినతి

జోగుళాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 3 (ప్రభాత ఉదయం):

కేటిదొడ్డి మండలంలోని గువ్వలదిన్నె నుంచి నందిన్నె గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని గువ్వలదిన్నె గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, ఉపసర్పంచ్ మల్లేష్ గౌడ్ విద్యార్థులు మంగళవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని కోరారు. గద్వాల ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం విద్యార్థులతో కలిసి గద్వాల డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ.. గువ్వల దిన్నె గ్రామానికి చెందిన సుమారు 60 మంది విద్యార్థులు నందిన్నె జెడ్పీహెచ్ ఎస్ లో విద్యనభ్యసిస్తున్నారని, మైళ్ల దూరం ఉండటంతో విద్యార్థినిలు కాలినడకన స్కూల్ కు వెళ్తున్నారని పేర్కొన్నరు. గ్రామం నుంచి రవాణ సౌకర్యం లేక, ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. ఉదయం సాయంత్ర వేళలో గద్వాక రాయచూర్ కు రాకపోకలు సాగించే ఆర్టీసి బస్సులను గువ్వలదిన్నె గ్రామాల మీదుగా రాకపోకలు కొనసాగిస్తే మహిళలు, వృద్ధులు, విద్యార్థుల ప్రయాణ సమస్యలను తీరుతాయన్నారు.

కరీంనగర్ ప్రధాన మార్కెట్‌పై ఆక్రమణల కలకలం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 3 (ప్రభాత ఉదయం):



కరీంనగర్ ప్రధాన మార్కెట్‌కు చెందిన విలువైన మున్సిపల్ ఆస్తులపై ఆక్రమణల ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులు మున్సిపాలిటీకి అనుకూలంగా ఉన్నప్పటికీ మార్కెట్ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని డివిజన్ కార్పొరేటర్ ఆరోపించారు. ప్రజలకు చెందిన ఆస్తులను కాపాడాల్సిన అధికారులు ప్రేక్షకపాత్ర వహించడం ఏమిటని ప్రశ్నించారు.తక్షణమే ఆక్రమణలను తొలగించి మున్సిపల్ భూములను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.కరీంనగర్ ప్రధాన మార్కెట్ ప్రాంతంలో మొత్తం 2 ఎకరాల 18 గుంటల భూమి మున్సిపల్ కార్పొరేషన్ యాజమాన్యంలో ఉందని కార్పొరేటర్ తెలిపారు.ఇందులో మాంసం మార్కెట్, నీటి రిజర్వాయర్, కూరగాయల మార్కెట్ ఉన్నాయని, గతంలో ప్రభుత్వం నుంచి చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూమి మున్సిపాలిటీ ఆధీనంలో ఉందని వివరించారు.మార్కెట్‌కు ఆనుకొని ఉన్న మస్జిద్‌ఎ-అదాలత్‌భూమి విషయంలో గతంలో మసీదు కమిటీ, వక్ఫ్ బోర్డు మున్సిపాలిటీపై న్యాయపోరాటం చేశాయని గుర్తుచేశారు. ఈ వివాదంలో 2011 జూన్ 8న హైకోర్టు మున్సిపల్ కార్పొరేషన్‌కు అనుకూలంగా తీర్పునిచ్చిందని, అదే ఏడాది సెప్టెంబర్ 30న సుప్రీంకోర్టు ప్రత్యేక అనుమతి పిటిషన్‌ను కొట్టివేసిందని పేర్కొన్నారు.అయితే, 2011 సెప్టెంబర్ 13న ప్రచురితమైన గెజిట్ సవరణలో గతంలో 1,020 చదరపు గజాలుగా ఉన్న మసీదు విస్తీర్ణాన్ని 2 ఎకరాల 23 గుంటలుగా మార్చారని ఆరోపించారు.ఈ సవరణను సవాలు చేస్తూ మున్సిపల్ కార్పొరేషన్ 2016లో హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిందని, రిట్ నెం.39802/2016 ప్రస్తుతం పెండింగ్‌లో ఉందని తెలిపారు.ఇటీవల మార్కెట్ ప్రాంతంలోని కొంత భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. అక్రమ నిర్మాణాల వెనుక ఎవరి ఒత్తిళ్లు ఉన్నాయి? ఫిర్యాదులు అందినా పట్టణ ప్రణాళిక విభాగం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ భూములను తక్షణమే సర్వే చేయాలని, అసలు రికార్డులు, కొనుగోలు పత్రాలు, గెజిట్ నోటిఫికేషన్లను పరిశీలించాలని కోరారు.అక్రమ ఆక్రమణలను గుర్తించి తొలగించడంతోపాటు అనుమతులు లేని నిర్మాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ వ్యవహారంలో బీజేపీ పాలకవర్గానికి, మేయర్‌కు, డిప్యూటీ మేయర్ కు లేదా కేంద్రమంత్రి ఎంపీకి ఎలాంటి సంబంధం లేకపోతే వెంటనే చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ రవీందర్ సింగ్ డిమాండ్ చేశారు. తనకు ఇందులో ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదని, బీఆర్ఎస్‌నాయకుడిగా కాకుండా తన డివిజన్ కార్పొరేటర్‌గా ప్రజా ఆస్తుల పరిరక్షణ కోసం ప్రశ్నిస్తున్నానని స్పష్టం చేశారు.రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అధికారులు తక్షణమే స్పందించి మార్కెట్ స్థలాన్ని కాపాడకపోతే ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



ఖేత్ బచావో అభియాన్‌పై

రైతులకు అవగాహన

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 3 (ప్రభాత ఉదయం)

ఎల్‌నినో ప్రభావం, నీటి యాజమాన్యం, పంటల మార్పిడిపై సూచనలుజోగుళాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 3(ప్రభాత ఉదయం):ధరూర్ మండలంలోని ఆల్వాల్‌పాడు రైతు వేదికలో మంగళవారం ఖేత్ బచావో అభియాన్‌లో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావం, నీటి యాజమాన్యం, యాసంగి సీజన్‌లో పంటల వైవిధ్యీకరణ, రైతు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డీపీడీ జగ్గు నాయక్, ఏటీఎం, సర్పంచ్, ఉపసర్పంచ్, రైతులు పాల్గొన్నారు.



సూపర్ ఎల్‌నినో ముప్పు..

యాసంగి సాగులో రైతులు అప్రమత్తం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 3 (ప్రభాత ఉదయం):

సూపర్ ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్నాయని, భూగర్భ జలమట్టాలు రోజురోజుకూ పడిపోతున్న నేపథ్యంలో రైతులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సూచించారు. యాసంగి సాగులో ముందుచూపుతో వ్యవహరించాలని, అధిక నీటి అవసరమయ్యే వరి పంటకు బదులుగా తక్కువ నీటితో పండే మొక్కజొన్న, శెనగ వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు పిలుపునిచ్చారు.పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూరు, కొత్తపల్లి, మూలసాల, బోజన్నపేట, హనుమంతునిపేట, మారేడుగొండ, గుర్రాంపల్లి, చీకురాయి గ్రామాలతో పాటు పెద్దపల్లి పట్టణ వ్యవసాయ మార్కెట్, చందపల్లిలో ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయ రమణారావు మాట్లాడుతూ.. వాతావరణ మార్పులు, సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న సాగునీటిని సద్వినియోగం చేసుకుంటూ పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.

రైతులకు కొనుగోలు కేంద్రాల అండ..

ధాన్యం విక్రయాల్లో రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ఉండేందుకే గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రెండు రోజుల్లోనే నగదు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అక్రమాలు, జాప్యాలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు, కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. రైతులకు తూకం, తేమ శాతం, ధాన్యం సేకరణ, చెల్లింపుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్న ఎమ్మెల్యే, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను రైతులు గమనించాలని, ప్రతిపక్షాల ఆరోపణలతో అయోమయానికి గురికావద్దని అన్నారు. ఈ కార్యక్రమాల్లో పాక్స్ చైర్మన్ ముత్యాల నరేష్,వ్యవసాయ శాఖ అధికారులు, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించాలి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 3 (ప్రభాత ఉదయం):



అడ్డు అదుపు లేకుండా పెరిగిన నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అక్రమ కొరత సృష్టిస్తూ బియ్యం ధరలు పెంచుతున్న దళారీలపై చర్యలు తీసుకోవాలన్నారు.సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ధరలను వెంటనే తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం కరువు నివారణ చర్యలలో భాగంగా ఒక్కరికి 12 కేజీల బియ్యం,14 రకాల నిత్యవసర వస్తువులు రేషన్ దుకాణాల ద్వారా అందించాలని డిమాండ్ చేశారు.ఎలినీనో ప్రభావంతో మన రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదు అయిందన్నెపంతో బడా పెట్టుబడిదారులు, దళారులు నిత్యవసర వస్తువులను బ్లాక్ చేసి విపరీతంగా ధరలను మార్కెట్లో పెంచడం జరుగుతుందన్నారు.వీరి పట్ల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.దేశంలో ఎక్కడైనా, ఎప్పుడైనా కరువు కాటకాలు ఏర్పడి తే ప్రజలకు మూడు నాలుగు సంవత్సరాల వరకు ఆహార కొరత రాకుండా ఎఫ్సీఐ ద్వారా ఆహార ధాన్యాలను ప్రభుత్వం నిలువ చేస్తుందని తెలిపారు.ఎలినీనో ప్రభావం ఏర్పడి రెండు మాసాలు కూడా కాలేదు కానీ, పంటలు పండలేదని ధాన్యం కొరత వచ్చిందని సాకులు చూపిబియ్యం, పప్పు, నూనెల ధరలు ధర విపరీతంగా పెంచారని పేర్కొన్నారు.ప్రస్తుతం మార్కెట్లో కిలో బియ్యం ధర రూ.120 పలుకుతుండగా ఇంకా రూ.200ల వరకు పెరిగే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుందన్నారు. అడ్డు అదుపు లేకుండా ధరలు పెంచితే సామాన్య మానవుడు ఎలా బతికేదని ప్రశ్నించారు.మార్కెట్లో అక్రమ కొరత సృష్టించి విపరీతంగా పేద ప్రజల సొమ్మును కాజేస్తున్న బడా వ్యాపారవేత్తల పై, దళారులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ నిలదీశారు.కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అండ చూసుకొని ఆదాని, అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలు ప్రకృతి పరంగా వచ్చే విపత్తులను అడ్డం పెట్టుకొని.విపరీతంగా దోపిడీకి పాల్పడుతున్నార నీ విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ప్రజలు ప్రశ్నించాలని, పెరుగుతున్న ధరలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జవ్వాజి విమల, కోడం రమణ, జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ రమేష్ చంద్ర, సిపిఎం పట్టణ కార్యదర్శిఎలిగేటి రాజశేఖర్, సిపిఎం జిల్లా నాయకులు, మిట్టపల్లి రాజమల్లు, సిరిమల్ల సత్యం, ఉడుత రవి, గోవిందు లక్ష్మణ్, ఒగ్గు గణేష్, ఎలిగేటి శ్రీనివాస్, దాసరి రూప, ఆడెపు రజిత, వడ్నాల వీరేశం, స్వర్గం శేఖర్, మచ్చ వేణు, సందు పట్ల పోచ మల్లు తదితరులు పాల్గొన్నారు



ఖబర్దార్ ఎంపీ గడ్డం వంశీ..

మంత్రి శ్రీధర్ బాబుపై చౌకబారు ప్రకటనలు చేస్తే జాగ్రత్త

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 3 (ప్రభాత ఉదయం):

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి యే ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు పై పెద్దపల్లి ఎంపీ వంశీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్, ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు లు మాట్లాడుతూ రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో సస్యశ్యామలంగా ఉండాలని సదుద్దేశంతో సొంత ఖర్చులతో మంత్రి శ్రీధర్ బాబు మైసూర్ పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద స్వామీజీని తీసుకు వస్తే మంత్రి శ్రీధర్ బాబు పైన ఓర్వలేక ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఆధ్యాత్మికంగా అందరూ సోదర భావంతో మెలగాలని ఉద్దేశంతోనే స్వామీజీని తీసుకురావడం జరిగిందని,ప్రజల సొమ్ముతో ఖర్చు పెట్టలేదని,మంత్రి శ్రీధర్ బాబు సొంత ఖర్చుతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని తలపెట్టిన దీక్షకు హాజరు కాకపోతే వ్యంగంగా విమర్శించడం మానుకోవాలని హితవు పలికారు.రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసే తపనతో మంత్రి శ్రీధర్ బాబు పని చేస్తున్నారని గుర్తు చేశారు.కర్ణాటక, తెలంగాణ,చుట్టుపక్క రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి మంత్రి శ్రీధర్ బాబు కృషి చేశారని తెలిపారు. పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ నిలకడ లేకుండా పార్టీలు మారే మీ కుటుంబం,మంత్రి శ్రీధర్ బాబు పైన విమర్శ వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు.పెద్దపల్లి నియోజకవర్గం నుండి ఎంపీగా వంశీకృష్ణ గెలవడానికి మంథని నుండి భారీ మెజార్టీతో గెలిపించామని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడ్డారని గుర్తుపెట్టుకోవాలన్నారు. మంథని ప్రాంతం ఇంత భారీ మెజార్టీ ఇస్తే, ఈ ప్రాంతానికి ఏమిచ్చారని ప్రశ్నించారు? విద్యార్థులకు రెండు మూడు బ్యాగులు ఇవ్వడం కాదని, యువతకు కంపెనీలు తేవాలని సూచించారు. రెండు మూడు బ్యాగులను పంచితే కాంగ్రెస్ వారిని వెంట పెట్టుకోవాలి తప్ప, బీఆర్ఎస్ నాయకులను వెంటపెట్టుకొని తిరగడం మానుకోవాలన్నారు. మంథని ప్రాంతానికి పర్యటిస్తే ఎవరికి సమాచారం ఇచ్చారని ప్రశ్నించారు.మంథని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మండల పార్టీ నాయకులకు ఏ ఒక్కరికి తెలియకుండా సందర్శించడం తగదన్నారు. ఇప్పటికైనా అనుచిత వాక్యాలు మానుకొని మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరవేని లింగయ్య యాదవ్ ,వేల్పుల రాజు ,ఐలి శ్రీనివాస్ ఎల్లంకివంశీ, బెల్లంకొండ సత్యనారాయణ రెడ్డి, మంథని రాకేష్ , ఇందారపు అనిల్, అక్కపాక సంపత్ , దొరగొర్ల శ్రీనివాస్ యాదవ్, పెట్టెం రామస్వామి తిరుమల్ పంచిక దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.




ఎల్‌నినో ముప్పు..

నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 3 (ప్రభాత ఉదయం):

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున జిల్లాలో నీటి సంరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే పకడ్బందీ చర్యలు చేపట్టాలని, ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నీటి సంరక్షణ పనులను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని ఐడీఓసీలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఎల్‌నినో నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల్లో చేపడుతున్న చర్యలను నిశితంగా పరిశీలిస్తోందని తెలిపారు. మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా గ్రామాల్లో పర్యటించి ప్రజల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారు. ప్రతి వారం పర్యటించిన గ్రామాలు, నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు, చేపట్టిన పనుల వివరాలతో నివేదికలు సమర్పించాలని సూచించారు.జిల్లాలో జలసిరి పనులను వేగవంతం చేయాలని, గ్రామాల్లో మంజూరైన ఫామ్ పాండ్స్, ఇంకుడు గుంతలు, ఊటకుంటల నిర్మాణాలను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.తాగునీటి పైపులైన్లు, నీటి ట్యాంకుల లీకేజీలను ఎప్పటికప్పుడు గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, విలువైన నీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ రంగంలో నీటి వినియోగాన్ని తగ్గించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించడంతో పాటు పంట మార్పిడి విధానాలను రైతులకు వివరించాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులను ఆదేశించారు. పశుసంవర్ధక శాఖ అధికారులు సైతం గ్రామాల్లో పర్యటిస్తూ పశుగ్రాసం కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.మండల స్థాయిలో వీ-బీజీ-రాంజీ పనుల పురోగతి, నీటి సమస్యలు, ఇతర అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, భూగర్భ జలాల పరిస్థితి, కరువు పునరావాస చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.నీటి సంరక్షణ కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరూ భాగస్వాములైనప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి నీటిని పొదుపుగా వినియోగించేలా గ్రామాలు, పట్టణాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సీజ్ చేసిన వాహనం వద్ద రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్వర్ణలత రెడ్డి సీజ్

అనుమతి లేకుండా బోర్లు వేస్తే-కఠిన చర్యలు

సాయి రామ్ బోర్వెల్ వాహనాలు సీజ్- భారీ జరిమానా.

అక్రమ బోర్ల పై ఉక్కుపాదం- కాప్రా తాసిల్దార్

మల్కాజ్గిరి, నవంబర్ 3(ప్రభాత ఉదయం)

కాప్రా మండల పరిధిలోని మొన్న ఆదివారం రాత్రి మల్లికార్జున నగర్ లో అనుమతులు లేకుండా బోర్ వేస్తున్న సాయిరాం బోర్ వెల్స్ వాహనాన్ని కాప్రా మండల తాసిల్దార్ మతిన్ ఆదేశానుసారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్వర్ణలత రెడ్డి సీజ్ చేస్తూ మండల కార్యాలయానికి తరలించారు. మంగళవారం సాయిరాం బోర్వెల్ యజమాని సీజ్ అయిన వాహనానికి 50 వేల రూపాయల డిడి కట్టి ఇట్టి బోర్వెల్ వాహనాన్ని మండల కార్యాలయం నుండి విడిపించుకున్నారు. ఈ సందర్భంగా కాప్రా మండల రెవెన్యూ అధికారులు మండల పరిధిలో అనుమతి లేకుండా ఎవరు బోర్లు వేసిన కఠిన చర్యల్లో భాగంగా వాహనాలు,బోర్ సీజ్ చేస్తూ భారీ జరిమానా విధిస్తామని తెలియజేస్తున్నారు.



పౌష్టికాహారంపై అవగాహన..

చిన్నారులకు అన్నప్రాసన

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 3 (ప్రభాత ఉదయం):

గంభీరావుపేట మండలం లింగన్నపేట ఐసిడిఎస్ సెక్టార్ లో పౌష్టికాహారం పై తల్లులకు మంగళవారం అవగాహన నిర్వహించారు. గ్రోత్ మానిటరింగ్ డే 10 మినిట్స్ లో భాగంగా కార్యక్రమం ఏర్పాటు చేశారు. పోషకాహార లోపం కు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. గర్భిణీలు పోషక విలువలతో కూడిన ఆహారము తీసుకున్నట్లయితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం ఉంటారని ప్రతి ఒక్కరూ పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పిట్ల ఎల్లయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వరూప, వార్డు లక్ష్మి, కార్యదర్శి ప్రవీణ్, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు గీతా, సునీత, వనజ, ఉమ, రజినీ ఆశాలు, గర్భిణీలు బాలింతలు కిషోరబాలికలు పాల్గొన్నారు.



జలమండలిలో 23 మంది

ఉద్యోగులు పదవీ విరమణ

ఖైరతాబాద్, నవంబర్ 3 (ప్రభాత ఉదయం)

జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 23 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వీరిలో ఆపరేషన్స్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తించిన వాస సత్యనారాయణ సహా.. పలు స్థాయుల్లో పనిచేసే ఉద్యోగులు ఉన్నారు.వీరందరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, జీఎం సరస్వతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

వరికి బదులుగా

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 3 (ప్రభాత ఉదయం):



ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ రైతులకు పిలుపునిచ్చారు. వేములవాడ నియోజకవర్గం పరిధిలోని రుద్రంగి మండలం మానాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కేతు బచావో అభియాన్, రైతు నేస్తం కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సూపర్ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు రైతులు వరి సాగు చేయవద్దని సూచించారు. రిజర్వాయర్లలోని నీటిని తాగు నీటికి, జీవాల కోసం వినియోగించాలని తెలిపారు. భూగర్భ జలాలు గత ఏడాది తో పోలిస్తే ఇంకా లోతులోకి పడిపోయాయని తెలిపారు. వరి సాగు చేస్తే నీరు బారీగా అవసరమని వెల్లడించారు.విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పొడి ఎండ వాతావరణంతో రాను రాను రాను భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని వివరించారు. మానాల రైతులు సాగులో ఆదర్శంగా నిలుస్తున్నారని, గత సీజన్లో ప్రత్యామ్నాయ పంటల సాగులో ముందున్నారని అభినందించారు. ప్రస్తుత సూపర్ ఎల్ నినో ప్రభావంతో రైతులు నువ్వులు, వేరుశనగ, కూరగాయలు, ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, ఆయిల్ పామ్ చేయాలని పిలుపునిచ్చారు.సాగు కోసం డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు వాడి నీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయిల్ ఫామ్ కు టన్ను ధర ప్రస్తుతం 22 వేల 658 ఉందని వెల్లడించారు. అలాగే జిల్లాకు దగ్గర్లోనే సిద్దిపేటలో జిల్లాలో ఆయిల్ ప్లాన్ ఫ్యాక్టరీ ఉందని వివరించారు. ఎల్ నినో నేపథ్యంలో రైతులు, ప్రజలు నీటిని పొదుపుగా వాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ప్రణాళిక శాఖ అధికారి సంపత్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అష్టల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, తహసీల్దార్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608